సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,3 ఆగస్టు 2024


# తెలుగు జాతి కీర్తి పింగళి వెంకయ్య -డాక్టర్ బిఈవిఎల్ నాయుడు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య 148 వ జయంతి ఉత్సవాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. మన జాతీయ పతాకం మువ్వన్నెల జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి.ఈసందర్భంగా వెంకయ్య వెంకయ్య చిత్రపటానికి డాక్టర్ బిఈవిఎల్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్‌నాయుడు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 1876 ఆగస్టు 2 న జన్మించిన పింగళి వెంకయ్య భారతీయులకు ఒక ప్రత్యేక జండా ఉండాలని ఇందుకోసం" భారతదేశానికి ఒక పతాకం" అనే గ్రంథాన్ని 1916లో రచించి అందులో 30 రకాల నమూనాలను రూపొందించారు.నాటి భారత జాతీయ కాంగ్రెస్ నాయకుల సూచనల ప్రకారం కాషాయం తెలుపు ఆకుపచ్చ రంగులతో మధ్యలో రాట్నం గుర్తుతో తయారుచేసిన ఈ పతాకాన్ని తొలుత 1921 విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో మహాత్మాగాంధీ ఎగరవేశారు. స్వాతంత్ర్యానంతరం రాట్నం స్థానంలో అశోక చక్రాన్ని చేర్చడం జరిగిందని, ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం మన అదృష్టమని, తెలుగుజాతి కీర్తి శ్రీ పింగళి వెంకయ్య అని తెలిపారు. ఇటువంటి మహనీయుల గురించి అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, ఐ.గౌరీ ప్రియ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు సమయాన్ని

# పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్
- ఘనంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- ఎమ్మెల్యే, ఎమ్మెల్యేల చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత





**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టెట్, డీఎస్సీ పరీక్షల నోటిఫికేషన్‌ను దృష్టిలో ఉంచుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని టెట్,డీఎస్సీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్అందించాలనేఉద్దేశంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా గోదావరి కోచింగ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించనున్న టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దనున్న కాపు సామాజిక భవనంలో జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్,శాసనమండలి సభ్యులు యనమల రామకృష్ణుడు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడుఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఉచితకోచింగ్‌సెంటర్‌కు సంబంధించినస్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఆవిష్కరించి,ఈసందర్భంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ పోటీ పరీక్షలు సిద్ధపడే అభ్యర్థులు పట్టుదలతో అన్ని విధాల సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతోఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియం చేసుకోవాలన్నారు. పోటీ పరీక్షలకుసిద్ధపడేఅభ్యర్థులఎదుర్కొనే ఇబ్బందులుతనకు బాగాతెలుసని,జగంపేటనియోజకవర్గంశాసనసభ్యుల జ్యోతుల నెహ్రూ నిర్వహిస్తున్న టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.పోటీపరీక్షలురాసే అభ్యర్థులు ఇబ్బందులను గుర్తించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్,డీఎస్సీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహించడంగొప్పశుభ పరిణామన్నారు.ఈ అవకాశాన్ని జగ్గంపేట నియోజకవర్గం నాలుగు మండలాల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

**సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రత్యేకమైనది..**
**శాసనమండలి సభ్యులు యనమల రామకృష్ణుడు**

శాసనమండలి సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ మంచి సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది అత్యంత కీలకమైన బాధ్యతని, సమాజంలో ఉపాధ్యాయవృత్తిచాలాప్రత్యేకమైనదని శాసన మండలి సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎక్కువగా ఉందని, గత ఐదేళ్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో పోటీపరీక్షలకుసిద్ధపడేయువతనిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించాలనిలక్ష్యంతో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏకూటమి ప్రభుత్వంరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపైనే తొలిసంతకం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ఉద్యోగాల కల్పన,స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లు నిర్వహణ, స్వయం ఉపాధికల్పన వంటిఅంశాలపైప్రత్యేకదృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోని ఉపాధ్యాయ శిక్షణ పొందిన యువతను మంచి భావితర ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ద్వారా అందిస్తున్న తరగతులు, స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులుసద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జగంపేట నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధపడే నిరుద్యోగ యువతకు ఆర్థిక భారం లేకుండా జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఉచితంగా కోచింగ్‌సెంటర్ నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.

**నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైనవిద్యా, వైద్యం అందించడమే లక్ష్యం..**
**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

జగ్గంపేట నియోజకవర్గానికి కేజీ నుంచి పీజీ వరకు విద్యా, నాణ్యమైన వైద్యం సామాన్యునికి అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యంమని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా నిష్ణాతులైన, బాధ్యత కలిగిన మంచి ఉపాధ్యాయులను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు సరైనకోచింగ్‌సెంటర్ సదుపాయాలు లేక వెనుకబడిపోతున్నారన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నటెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ కు ఇప్పటివరకు 470 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.

కార్పొరేట్ కోచింగ్ సెంటర్ స్థాయిలో నాణ్యమైన స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు గుర్తింపు పొందిన అధ్యాపకులతో తరగతులు బోధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కోచింగ్‌ను చాలా బాధ్యతతో నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని ఉపాధ్యాయ శిక్షణపొందిన ప్రతిఒక్కరుఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కోచింగ్ సెంటర్ నిర్వహణలో సహకరిస్తున్నగోదావరికోచింగ్‌సెంటర్ నిర్వాహకు లనుఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

**నిరుద్యోగ యువతకు మంచి అవకాశం..**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

రాష్ట్రంలో ఉద్యోగాలకోసం చాలాఏళ్ళుగా ఎంతోఆశతో ఎదురు చూస్తున్న యువతకు మంచి రోజులు వచ్చాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే చేశారని ఆమె గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనే లక్ష్యంతో ఉన్న జగ్గంపేట నియోజకవర్గం యువతకు చక్కనిఅవకాశంకల్పిస్తూఒక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆమె తెలిపారు.కార్యక్రమంలో మాజి జేడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్,పిఠాపురం,జగ్గంపేటజనసేన పార్టీ నాయకులు, పెద్దాపురం ఆర్డీవో జే.సీతారామరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో మెనూ మారుస్తాం

**- పాఠశాల ముఖ్య కార్యదర్శి శ్రీ కోన శశిధర్**



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మారుస్తామని పాఠశాల విద్యశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ చెప్పారు. శుక్రవారం సాయంకాలం రాష్ట్ర సెక్రటేరియట్ అమరావతిలో ఆయనను కలసిన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులతో వారు మాట్లాడారు. పోషకాహారాలుతో కూడిన పిల్లలకు ఇష్టమైన ఆహారాన్ని అందించే దిశగా కృషి చేస్తామన్నారు. 2023 వేసవి సెలవులలో గత నాడునేడు కార్యక్రమంలోపాల్గొన్న ప్రధానోపాధ్యాయు లందరికి 2024 సాధారణ ఎన్నికలలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులందఅకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని నాయకులూ కోరారు. యాప్ ల భారం తగ్గిస్తామిని మీరు చెప్పినా క్షేత్రస్థాయిలో అధికారులు మరింత పెంచేస్తున్నారని చెప్పగా తక్షణం ప్రిన్సిపాల్ సెక్రటరీ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి యాప్‌లను సాధ్యమైనంతగా తగ్గించాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పాఠశాలనిర్వహనగ్రాంట్లుకైకొంతకాలం ఆగాలన్నారు.ప్రతీ విషయంపై చెప్పిన వెంటనే స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శశిధర్‌కి తెలుగునాడు ఉపాధ్యాయ సంగం రాష్ట్రా కార్యదర్శి కే.జయరాజు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల కోసం మీరు లేవనెత్తిన అంశాలుబాగున్నాయనిఆచరణీయమని,వీటిపైతదుపరి సమగ్రముగా ఒక నివేదిక వ్రాతపూర్వకంగా అందించాలని విద్యశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ జయరాజును కోరారు. ఉపాధ్యాయులకు యాప్ భారం తగ్గిస్తామని ప్రభుత్వ పపిల్లలకు పాఠశాలల్లో నిష్ణాతులైనఉపాధ్యాయులున్నందునవిద్యార్థులను ప్రస్తుత పోటీ పరిస్థితుల కనుగుణంగా తీర్చిదిద్దాల్సిన గురుతర భాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.పూర్ణవిద్యావంతులు అయ్యేలా చూడవలసిందిగా సూచించారు.ఈదిశగాఅందరూకృషి చేయాలన్నారు.

## మృతుడు రామయ్య కుటుంబాన్ని పరామర్శించిన తెలుగుదేశం నాయకులు



**చింతూరు,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం అగ్రహారపు కోడేరు గ్రామపంచాయతీ ఉలుమూరు గ్రామం వద్ద గురువారం సాయంత్రం నాలుగు గంటలకు శబరి గోదావరి వరదలో పశువుల కోసం వెళ్లి పూసం రామయ్య వరదలో పడి చనిపోవడం జరిగింది. వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించడం వారికి మనోధైర్యాన్ని కల్పించడం కోసం చింతూరు మండల తెలుగుదేశం పార్టీ బృందం గోదావరి వరదల్లో కాలినడకన వెళ్లి కలవడం జరిగింది. ఈ బృందంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, నాయకులు ఓబుల్నేని నరసింహారావు, పసుపులేటి సల్మాన్ రాజ్, అగ్రహారం కోడేరు గ్రామపంచాయతీ ఇంచార్జ్ పాగా ప్రసంగి, ఈ బృందానికి సహకరించిన ముక్కునూరు పంచాయతీ నాయకులు సత్యనారాయణ, సన్యాసిరావు, శ్రీను, రవి తదితరులు ఉన్నారు.

## నిమ్మలగూడెం గ్రామానికి జెకె సిటీ ఆధ్వర్యంలో మంచినీటి బోర్ ఏర్పాటు




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో మంచినీటి ఎద్దడి కారణంగా గ్రామస్తులు జమాల్ ఖాన్ ఆయుర్వేద వైద్యుల్ని సంప్రదించి లిఖితపూర్వకంగా తమ గ్రామానికి తాగునీటి బోరు కావాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. జెకె సిటీ ట్రస్ట్ ద్వారా త్రాగునీటిబోరును 70 వేల రూపాయల వ్యయంతో జమాల్ ఖాన్ ఏర్పాటుచేసి దానికి హ్యాండిల్ బిగించి శుక్రవారం నాడు గ్రామస్తులకు అప్పచెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సమస్య ఎక్కడ ఉన్న ప్రజలు ఇబ్బంది పడవద్దని నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో తాను జెకెసి ట్రస్ట్ ద్వారా మంచినీటి బోర్లు ఏర్పాటు చేసి సహాయ పడగలనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోడె శ్రీను, గ్రామ పటేల్. మహిళలు జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, ఎస్కే షాజహాన్, ముత్యాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన తాసిల్దార్ నజీముల్లా

**- పాల్గొన్న కూటమి నాయకులు**



**చింతూరు, మేజర్ న్యూస్ :** గోదావరి శబరి వరదలకు గురైన వరద బాధితులకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 3,000 రూపాయల నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. శుక్రవారం సాయంత్రం చింతూరులోని సంతపాకలు శబరిఒడ్డు ప్రాంతాల్లో చింతూరు తాసిల్దార్ నజీముల్ల, వీఆర్వో రామచంద్రం పంచాయతీ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు డివి రమణారెడ్డి (చిట్టిబాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు వాస శ్రీరామ్మూర్తి రెడ్డి, ఓబుల్ నేని నరసింహారావు, సల్మాన్ రాజు, శ్రీరామ్, సయ్యద్ ఆసిఫ్, జనసేన పార్టీ నాయకులు పి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాలకులు మారుతున్నా...మారని తలరాత







- నేటికీ కానరాని మౌలిక సదుపాయాలు
- వందలాది గిరిజన గ్రామాలకు లేని సరైన రవాణా సౌకర్యాలు
- కొన్ని గిరిజన గ్రామాలు కనీస సౌకర్యాలకూ నోచుకోని పరిస్థితి
- వంతెనల నిర్మాణం లేక గిరిజనుల అవస్థలు
- వరద ఉధృతికి నిలిచిపోతున్న గ్రామాల మధ్య రాకపోకలు
- వరదల సమయంలో తిండికి, నీటికి సైతం తల్లడిల్లుతున్న ప్రజలు
- ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా..కానరాని ఫలితం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతాల్లో వందలాది గిరిజన గ్రామాలకు నేటికీ సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రజలు నిత్యం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా కొండ వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టక పోవడం వల్లగిరిజనులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గిరిజన గ్రామాలు కనీస సౌకర్యాలకు నోచుకోని పరిస్థితి నెలకొంది. రంపచోడవరం మండలం ఆకూరు పంచాయతీ పరిధిలోని కొన్ని గిరిజన గ్రామాలు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. మంచినీటి సౌకర్యం, విద్యుత్ వంటి సౌకర్యాలు లేక అంధకారంలోనే ఆ గ్రామాలు ఉన్నాయి. భారీవర్షాలకు కొండ వాగులు ఉగ్రరూపాలు దాలుస్తున్నాయి. నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతోకొండ చరయలు విరిగి చెట్లు నేలకొరిగి వంతెనలు సైతం కొట్టుకుపోయి గిరిజన గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి.

ఆయా గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు తినడానికి తిండి లేక తాగడానికి నీళ్లు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ గ్రామాల ప్రజలు రాకపోకలు జరిపేందుకు వీలుగా కొండ కాలువపై వంతెన నిర్మించాలని ఆకూరు గొర్రె వారి వీధి గిరిజన ప్రజలు ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు. ఈమేరకు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు ఇప్పటికే ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బడి గుంట గ్రామానికి కొండ వాగులు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో తల్లీ బిడ్డలతో సహా నలుగురు వాగులో గల్లంతైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అత్యవసర సమయంలో ఇబ్బందులు ఇక చెప్పవసరం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ గ్రామానికి అన్ని వసతులు కల్పించి తమ గ్రామాలను ఆదుకోవాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మారుమూల గ్రామాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కృషి పట్టుదల ఉంటే ఎన్ని అవరోధాలు ఉన్నా అధిగమించవచ్చు

**- ఐపీఎస్ కొయ్యే చిట్టిరాజును అభినందించిన ఎమ్మెల్సీలు**


**పెరవలి, మేజర్‌న్యూస్ :** కృషి, పట్టుదల ఉంటే ఎన్ని అవరోధాలు ఉన్నా విజయం సాధ్యమని ఇటీవలే ఐపీఎస్ కు అర్హత పొందిన కొయ్యే చిట్టి రాజు నిరూపించారని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. ఆగస్టు 2వ తేదీ శుక్రవారం భీమవరం లోని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు నివాసానికి వెళ్లిన రవీంద్ర నాథ్ ఇటీవల ఐపీఎస్ అర్హత సాధించిన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుడు చిట్టిరాజును సహచరశాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, కౌరు శ్రీనివాస్‌లతో కలసి అభినందనలు తెలియజేసారు .

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ మీద ఉన్న మక్కువతో సాఫ్ట్వేర్ జాబ్ వదిలేసి మూడు ప్రయత్నాల్లో విఫలం అయినా మొక్కవోని పట్టుదలతో ఇండియన్ పోలీస్ సర్వీసెస్ ఐపీఎస్ సాధిచడం చూసి నేటి యువతరం ఇన్స్పిరేషన్ పొందాలని రవీంద్రనాథ్ అన్నారు.



## గిరిజన యువత ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ

**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని (రంపచోడవరం ఐటీడీఏ ఏడు మండలాలు, కాకినాడ జిల్లా, కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా) గిరిజన యువతీ యువకులు బిఇడి/డిఇడి, టెట్ పాసైన గిరిజన యువతీ యువకులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం శుక్రవారం తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతీయువకులు డిగ్రీతో పాటు బీఈడీ / ఇంటర్‌తో పాటు డిఇడి, టెట్ పాసైన అభ్యర్థులకు రంపచోడవరం యూత్ ట్రైనింగ్‌సెంటర్లోశిక్షణఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏదైనా స్క్రీనింగ్ టెస్ట్ పాసైన వారు డీఎస్సీ కోచింగ్ కొరకు దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని తెలిపారు. మహిళలకు 33.1/3 శాతం రిజర్వేషన్ సదుపాయం ఉందని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల మూడో తేది నుండి ఎనిమిదో తేది వరకు దరఖాస్తులు సమర్పించవచ్చునని ఆయన తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఫైనల్ మెరిట్ లిస్టు ఆగస్టు 14వ తేదీన ఐటీడీఏ కార్యాలయం నోటీస్‌బోర్డ్‌లో పొందుపరచబడునని ఆయన తెలిపారు. ఫైనల్ లిస్ట్ ప్రకారం ఆగస్టు మూడో వారం నుండి సుమారు 90 రోజులపాటు 150 మంది గిరిజన అభ్యర్థులకు మాత్రమే భోజనం వసతి సౌకర్యంతో ఉచిత శిక్షణయూత్ ట్రైనింగ్‌సెంటర్ రంపచోడవరంలో అనుభవ జులైన గిరిజన సంక్షేమ శాఖ సీనియర్ ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణకుఅర్హతకలిగినయువతీ యువకులు ఐటీడీఏమెయిల్ ఐడీ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని ఆయన తెలిపారు.అదేవిధంగా రంపచో డవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో నేరుగా యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ వారికి దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని ఆయన తెలిపారు. వివరాలకు రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్75690 98197 సెల్‌నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం,
3 ఆగస్టు 2024
2

## టి.కుసుమకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.కుసుమ సిద్ధాంత వ్యాసం "వేరియస్ ఫిక్స్‌డ్ పాయింట్ రిజల్ట్స్ ఇన్ మెట్రిక్ స్పేస్, పి-మెట్రిక్, అండ్‌బి- మెట్రిక్ విత్‌సమ్ అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మ్యాథమెటిక్స్ విభాగంలో లభించినది. టి.కుసుమ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ & మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా.వి.రవీంద్రనాధ్ మరియు కాకినాడలోని ఐడియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ మ్యాథమెటిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఏ.శ్రీరామ మూర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## వరద నష్టంపై నివేదికలు ఇవ్వాలి



– మండల ప్రత్యేక అధికారి

**అల్లవరం,మేజర్‌న్యూస్ :** శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కర్నీడి మూర్తి మండల స్థాయి అధికారులకు వరద నష్టం అంచనాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మూర్తి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు, వరదలకు నష్ట పోయిన వరిపంటలపై నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారిని ఆదేశించారు, గ్రామాల్లో పారిశుధ్యం విషయంలో శ్రద్ధ చూపాలని ఈఓ ఆర్డీను ఆదేశించారు. అంటువ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తలపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని గోడి లంక వైద్య అధికారిణి డా.సుమ ను ఆదేశించారు. బోడసకుర్రు, సామంతకర్రు, గుండెపూడి వాటర్ స్కీమ్‌ల వద్ద నిర్వహణ లోపాలు లేకుండా చూసి ప్రజలకు సురక్షిత త్రాగునీరు సరఫరా చేయాలని ఏఈ స్వామి ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ వెసల్ కమ్యూనికేషన్ పరికరాలలో ఇస్రో పాత్ర

- ఇస్రో, సిఫ్‌నెట్ సంయుక్తంగా వర్క్‌షాప్
- జాబిల్లి దక్షిణభాగంపై చంద్రయాన్
- 3 దిగిన చారిత్రక ఘట్టం నేపథ్యం







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారతదేశం యొక్క చంద్రయాన్- 3 అంతరిక్ష నౌక చంద్రుని యొక్క దక్షిణ భాగంలో విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుంటూ 2024 ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుటకు మన ప్రభుత్వము నిర్ణయించినది. ఈరోజు యొక్క ఇతివృత్తము "Touching Lives while Touching the Moon: India's Space Saga".,బోటుఓనర్లు,మత్స్య విశ్వవిద్యాలయ విధ్యార్థులు మరియు కేంద్ర రాష్ట్ర మత్స్య సంబంధిత అధికారులను ఒకచోట చేర్చి భారతదేశం సాధించిన ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తుచేసుకోవడానికి వర్క్ షాప్ నిర్వహించాలని పసుసంవర్ధక, పాడి పరిశ్రమ మరియు మత్స్య మంత్రిత్వశాఖ నిర్ణయించింది. ఈకార్యక్రమము భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరియు పసుసంవర్ధక, పాడి పరిశ్రమ మరియు మత్స్య మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ (సిఫ్ నెట్) సంయుక్తంగా రాష్ట్ర మత్స్యశాఖ వారిచే రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ, కాకినాడలో ది.02-08-2024న నిర్వహించడ మైనది. ఈసమావేశంలో ఫిషింగ్ వెసల్ కమ్యునికేషన్ పరికరాలలో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ యొక్క పాత్ర,దానిపనితీరును మత్స్యకారులకు వివరించారు. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించిన ట్రాన్స్‌పాండర్ల,వాటి విధులు మరియు ఉపయోగాలు కూడా మత్స్యకారులకు ప్రయోగా త్మకంగా ప్రదర్శిం చడమైనది, వివరించడంజరిగింది. వీటినిత్వరలోఫిషింగ్ నౌకలపై అమర్చనున్నారు. మెరైన్ డొమైన్ మరియు ప్రదర్శన కోసం COM-NAV సిస్టంపై ఉప న్యాసము ఇవ్వడం జరిగినది. ఎస్ఐఎఫ్‌టి ప్రిన్సిపాల్ సుమలత, కిరణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్,సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఫిషరీస్ నాటికల్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (సిఐఎఫ్‌ఎన్ఇటి) అధికారులు జి.వెంకటేశ్వర్లుబోధకుడు (ఎఫ్.టి)గజాననయాదవ్ సీనియర్ ఇంజనీర్, మత్స్యరారుల మెకనైజ్డ్‌బోట్ ఓనర్స్ అసోసియేషన్‌ప్రెసిడెంట్ ఎస్.నా గేశ్వర రావు మరియు జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకరరావు, ఫిషింగ్ బోటు యజమానులు, సాగరమిత్రలు మరియు ఎస్ఐఎఫ్‌టి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆశ, అంగన్వాడి కార్మికులకు కూడా వరద సహాయం అమౌంటు ఇవ్వాలి - సీఐటీయు



**చింతూరు, మేజర్‌న్యూస్ :** వరద ముంపు గురైనటువంటి గ్రామాల్లోని వరద బాధితులు అందరికీ ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయం 3000 రూపాయలు ఇస్తున్నప్పటికీ ఆ గ్రామాల్లో ఉన్న ఆశ అంగన్వాడి కార్మికులకు ఇవ్వకుండా ఆపడం అనేది సరేంది కాదని వారికి కూడా వరద సహాయం డబ్బులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ గత 20 రోజులుగా వరదలకు గురైనటువంటి గ్రామాల్లోని అంగన్వాడీ కార్మికులు ఆశాలు వారి ఇబ్బందులు పడుతూనే అక్కడ ఉన్నటువంటి వరద బాధితులకి మెరుగైన సేవలు అందించారని కానీ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా పరిగణించి కొన్నిచోట్ల సహాయం డబ్బులు ఇవ్వడం లేదని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదని అతి తక్కువ వేతనాలు వస్తున్నటువంటి కార్మికులని వారికి పైనుండి ఎటువంటి సర్కులర్లు లేకపోయినప్పటికీ ఇక్కడ లోకల్ గా ఉన్నటువంటి అధికారులు వరద సహాయం డబ్బులు ఇవ్వకుండా ఆపడం అనేది భావ్యం కాదని అన్నారు. నాలుగు మండలాల్లోని కొన్నిచోట్ల ఇచ్చి కొన్నిచోట్ల ఆపుతున్నారని అన్ని చోట్ల కూడా వరద సహాయం అందించే గ్రామాల్లోని ఆశలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణం దీని మీద ఐటిడిఎ పిఓ స్పందించాలని అన్నారు.

## సృజన హాస్పిటల్ సేవలకు పురస్కారం







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఐవిఎఫ్ మరియు గైనకాలజీలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు సృజన మల్టీ స్పెషాలిటీ అండ్ ఐవిఎఫ్ సెంటర్‌అధినేతడాక్టర్ ఏ.ఎల్.సత్యవతిప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ అవార్డు -2024 అందుకున్నారు. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమమంలో సూపర్‌స్టార్‌శిల్పాశెట్టి చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా సృజన మల్టీ స్పెషాలిటీ అండ్ ఐవిఎఫ్ సెంటర్ అధినేత డాక్టర్ ఏ.ఎల్.సత్యవతి మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ,గైనకాలజీ విభాగంలో మా నిబద్ధత,సమర్థత, అత్యుత్త మమైన సంరక్షణకు ఈ అవార్డు నిదర్శన మన్నారు. అనేక మంది మహిళలు ఆరోగ్యంగా,ఆనందంగా ఉండేందుకు, వారికి అండగా నిలవడానికి మేము కట్టుబడిఉన్నాము అనితెలియజేశారు .అత్యు త్తమ సేవలుఅందించేందుకు మమ్మల్నిఅడుగడుగునా ప్రోత్స హిస్తున్న, మాపేషంట్లు, మద్దతుదారులు, అందరికీ సృజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ధన్యవాదాలు చెబుతోందన్నారు. అనేక మంది మహిళలు ఆరోగ్యంగా, ఆనందంగాఉండేందుకు,వారికి అండగా నిలవడానికి మేము కట్టుబడి ఉన్నామని, మా పేషంట్ల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకు వస్తామనే ఆశిస్తున్నామని సృజన మల్టీ స్పెషాలిటీ అండ్ ఐవిఎఫ్ సెంటర్ అధినేత డాక్టర్ ఏ.ఎల్.సత్యవతి తెలియజేశారు.

# పింగళి వెంకయ్య యువతకు ఆదర్శం

– 'ఆదిత్య'లో ఘనంగా జాతీయ జెండా రూపకర్త వెంకయ్య జయంతి వేడుకలు





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో 1878 ఆగస్టు 2న జన్మించిన పింగళి వెంకయ్య భారతీయులకు ఒక ప్రత్యేక జెండా ఉండాలని ఇందుకోసం"భారతదేశానికి ఒకపతాకం"అనే గ్రంధాన్ని రచించి అందులో 30 రకాలైన నమూనాలను రూపొందించారు. కాషాయం,తెలుపు, ఆకుపచ్చ రంగులతో మధ్యలో రాట్నం గుర్తుతో తయారు చేసిన ఈ పతాకాన్ని తొలత 1921 విజయవాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో గాంధీగారు ఎగురవేశారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కె.కరుణ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలను వేసి నమస్కరించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాట్నం స్థానంలో అశోక చక్రాన్ని చేర్చడం జరిగిందని ఇటువంటి మహోన్నత వ్యక్తి ఆంధ్రుడు కావడం ఇది మన అదృష్టమని తెలుగుజాతి కీర్తి పింగళి వెంకయ్య అని తెలిపారు. ఇటువంటి మహనీయుల గురించి అధ్యాపకులే నేటి యువతకు తెలియజేయాలని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్‌మాట్లాడుతూమహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం మంచి సంప్రదాయ మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ, కె.నవ్య మరియు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

– ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గుండాల గ్రామంలో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం కింద ఒక కుటుంబానికి 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, ఎటపాక డిప్యూటీ తహసీల్దార్ పృధ్వి, గుండాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండి సీతలక్ష్మి, గ్రామపంచాయతీ సెక్రెటరీ దాసరి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గుండాల గ్రామంలో 113 లబ్ధిదారులకు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గొంగడి వెంకటరామిరెడ్డి, రావి మాధవరావు మాట్లాడుతూ వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దానిలో భాగంగానే తక్షణ సాయం కింద కొంత నగదును వరద బాధితులకు అందించడం జరిగిందని, అలాగే పంట నష్టాన్ని, పూర్తిగా వరదకు ధ్వంసం అయిన ఇళ్లకు కూడా నష్టపరిహారం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్, సచివాలయ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర, అగ్రికల్చరల్ అసిస్టెంట్ లక్ష్మణ్, వెటర్నరీ అసిస్టెంట్ హాలేష్, సచివాలయ పోలీస్ శాంతి మరియు సచివాలయ సిబ్బంది, స్థానిక లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ కార్యక్రమం

– యూనిఫామ్స్‌ను సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున అందిస్తామని హామీ – తలాటం హరీష్‌కు పలువురు అభినందనలు





**కరప, మేజర్ న్యూస్ :** కరప జూనియర్ కాలేజ్ చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు కోరిన వెంటనే టెస్ట్ బుక్స్, గైడ్స్ ను సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున అందించిన తలాటం హరీష్ అభినందనీయులు అని వక్తలు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప జెడ్.పి. హైస్కూల్ ప్లస్ సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జూనియర్ కాలేజ్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ మార్ని శ్రీనివాసరావు అద్యక్షత వహించగా స్థానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ముఖ్యఅతిధిగాను గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్ విశిష్ట అతిథిగాను మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, జనసేన నాయకులు బండారు మురళీ, భోగిరెడ్డి కొండబాబు, టిడిపి నాయకులు దేవు వెంకన్న గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు అంతా వారి విద్యాభ్యాసం అనంతరం పుస్తకాలను తరువాత బ్యాచ్‌కు అందజేయాలని అన్నారు. కాలేజీ విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్స్‌ను సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఉన్నత చదవులకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం స్కూల్ పి.ఇ.టి. శ్రీనివాసరావు, జనసేన నాయకులు తలాటం హరీష్ ను సాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు తలాటం హరీష్, ఫౌండేషన్ సభ్యులు ముమ్మిడి వెంకటేష్, వీరబాబు, జనసేన, టిడిపి, బిజెపి కూటమి నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి వీర్రాజు, పేపకాయల తలుపులరావు, శాఖ శ్రీను, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం పనులకు వెళ్లి... శవమై



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పొలం పనులు చూసుకునేందుకు వెళ్లిన ఓ రైతు ఓడలరేవు సముద్ర ఒడ్డున శవమై తేలాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. వాకలగురువుకుచెందిన పేరా బత్తుల చంద్రావు (56) వైనతేయి గోదావరి నది ఒడ్డున ఉన్న తన సాగు చేసే పొలం పనుల నిమిత్తం ఈనెల ఒకటో తేదీ సాయంత్రం వెళ్లారు. ఎంత సేపటికి చంద్రావు కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ బంధువులు కుటుంబ సభ్యులు వెతికారు. ఫలితం లేకపోవడంతో శుక్రవారం ఉదయం అంబాజీపేట పోలీస్ స్టేషన్లో స్థానికులు ఫిర్యాదు చేశారు.కాగా వాడలరేవు సముద్రం ఒడ్డున చంద్రావు శవమై కనిపించాడు.మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

## వెంకటేశ్వరరావును పరామర్శిమచిన స్టాలిన్ బాబు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఘాతానికి గురై అమలాపురం శ్రీనిధి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంబాజీపేట మండలం జయంతినగర్‌కుచెందిన నాగాబత్తుల వెంకటేశ్వరరావును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు పరామర్శించారు. కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. ఆయన వెంట నాయకులు మైలే ఆనందరావు, గోసంగి సత్యనారాయణ, కోట సత్తిబాబు, సాధనాల బాలకృష్ణ, ఇసుకపట్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఓడలరేవు బీవీసీలో విద్యార్థులకు సౌశీల్యతా నిర్మాణంపై ప్రేరణ సదస్సు





**అల్లవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు నిత్యజీవితంలోను, అలాగే వృత్తి జీవితంలోనూ అనుసరించవలసిన విలువలు, విధానాలపై ప్రేరణ సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి వీఎస్ఏ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యావేత్త బళ్ళ సి.ఎన్.మల్లికార్జునరావు రిసోర్స్‌పర్సన్‌గాపాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర పరిశ్రమ ద్వారా విభిన్న రంగాలలోఉన్నత స్థాయికిఎదిగిన మహనీయుల జీవిత చరిత్రలనూ, వారు సాధించిన విజయాలనూ సోదాహరణంగా వివరించారు.

జీవితంలో అనుసరించవలసిన ఆదర్శాలను తెలియజేసి, భవిష్యత్తును చక్కదిద్దుకోవటానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి శ్రద్ధతో దృష్టిపెట్టి చదివినప్పుడే సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా తయారు కాగలరని, అందుకు మొదటి సంవత్సరం నుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఎన్.శివకుమార్, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, వైవిరమణ మూర్తి, డాక్టర్ బి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ బి.పి.ఎన్ మధు కుమార్, బి.శ్రీనివాస్,డాక్టర్ ఏ.నాగేశ్వరరావు,డాక్టర్ శ్రీపాద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధృక్ సిద్ధాంతమే ప్రామాణికం



కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో పండుగ నిర్ణయాలను కేవలం ధృక్ సిద్ధాంత ప్రామాణికంగా నిర్ధేశించిన పండుగలను మాత్రమే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని తెలుగు రాష్ట్రాల ధృక్ సిద్ధాంత పంచాంగ కర్తల సమాఖ్య కోరింది. సమాఖ్య సమావేశం కార్యదర్శి పొన్నలూరి శ్రీనివాస గార్గేయ అధ్యక్షతన శుక్రవారం రాయుడుపాలెంలోని శ్రీ బ్రాహ్మణ భవన్‌లో జరిగింది. బ్రహ్మణ సంఘం ప్రతినిధి వి.వి.ఎస్. ప్రకాశరావు సమావేశ వేదిక ఏర్పాటు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన 36 మంది పంచాంగ కర్తలు ఈ సమావేశానికి హాజరై పలు తీర్మానాలు ఆమోదించారు. 2025-2026 సంవత్సరాలకు సంబంధించిన పండుగ తేదీలను సమాఖ్య నిర్ణయించింది.

సమావేశంలో గార్గేయ సిద్ధాంతి మాట్లాడుతూ పూర్వపద్ధతి గణన ముమ్మాటికి తప్పేనన్నారు. దానివల్లే ప్రజల్లో పండుగలపై అయోమయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రభుత్వం ధృక్ గణిత పంచాంగం ఆధారంగా పండుగలు నిర్ణయం చేసి ప్రజలల్లో అపోహలు పోగొట్టాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తమిళ పంచాంగం ధృక్ సిద్ధాంతం ఆధారంగా ప్రచురిస్తున్నారని, అయితే దురదృష్టవసాత్తూ తెలుగు పంచాంగం మాత్రం పూర్వపద్ధతిలో తీసుకువస్తున్నారని, ప్రజలు పూర్వ పద్ధతి పండుగలను నమ్మడానికి ఇదికూడా కారణమన్నారు. సమాఖ్య నాయకుడు గొర్తి పట్టాభిశాస్త్రి మాట్లాడుతూ ఒక్క శృంగేరీ పీఠం తప్ప, కంచి కామకోటి పీఠంతో సహా దేశంలోని అన్ని పీఠములు ధృక్ సిద్ధాంతాన్ని అంగీకరిస్తూ ఆమోదముద్ర వేశాయన్నారు. అంతేకాకుండా ధృక్ సిద్ధాంతం, పూర్వపద్ధతులు ఎప్పటికీ ఒకటికావని, సూర్య, చంద్రుల విషయంలో చాలా తేడాలున్నాయన్నారు. పూర్వపద్ధతుల్లో మూడు రకాలున్నాయని వివరించారు. ఒకటి పూర్వపద్ధతి, రెండవది నవీన పద్ధతి, మరొకటి అపూర్వపద్ధతులున్నాయన్నారు. కానీ వీటన్నింటికి ఎక్కడా శాస్త్రీయ ప్రమాణాలు లేవన్నారు.

ధృక్ సిద్ధాంతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఆమోదముద్ర వేసి ప్రజలకు శాస్త్రీయతను తెలియజేయాలని వారు కోరారు. తెలంగాణ ధృక్ సిద్ధాంత పంచాంగ కర్తల సంఘం అధ్యక్షుడు అవసరాల ప్రకాశ్ శర్మ మాట్లాడుతూ రాబోయే బాద్రపద మాసంలోని మహాలయపక్షం కాలంలో రాబోయే ఐదు సంవత్సరాల పండుగలను నిర్ణయించి ప్రభుత్వానికి అప్పజెప్పాలన్నారు. అలాగే సమాఖ్య తరపున ప్రతీ సంవత్సరం క్యాలెండర్, పంచాంగం ప్రత్యేకంగా ప్రచురించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రతిపాదించారు. దీనికి సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశంలో సమాఖ్య అధ్యక్షులుగా అన్నవరం గ్రామానికి చెందిన ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతీనెల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తామని, అలాగే సమాఖ్య సభ్యులతో నెలకోసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకుంటామని సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ప్రతీ ఏటా హనుమంతవజ్ఝల సుబ్రహ్మణ్య శర్మ , పిడపర్తి చిన్నపూర్ణయ్య సిద్ధాంతి, ఉపద్రష్ట కృష్ణమూర్తి సిద్ధాంతి పేర్ల మీద మూడు పురస్కారాలను పంచాంగ కర్తలకు అందజేస్తామని తెలిపారు.

## ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్చార్జి మేజిస్ట్రేట్ పి.బాబు సూచించారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వులు ప్రకారం రంపచోడవరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్‌మేజిస్ట్రేట్ కోర్ట్ ప్రాంగణంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ కం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.బాబు,డాక్టర్ పి.కృష్ణ పవన్, పానెల్‌న్యాయవాదులుమాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ కాలంలో వచ్చే విష జ్వరాలకు ఎప్పటికప్పుడు పరీక్షలుచేయించుకోవాలనిసూచించారు. మలేరియా, టైఫాయిడ్,డెంగీ వంటి జ్వరాల నుండి ప్రజలు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సిన్లు , పోలియో డ్రాప్స్ సమయానికి వారికి వేయించాలని తెలియజేసారు. వ్యాధులకు వాడే మందుల పట్ల జాగ్రత్తలు వహించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు.

# శాకాంబరి అవతారంలో సత్తమ్మ తల్లి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రమణయ్యపేట శివారు ఆంజనేయ నగర్ పేట కాలవ గట్టు శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి శుక్రవారం శాకాంబరీ గా భక్తులకు దర్శమిచ్చారు.ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఆలయ ధర్మకర్త దాయన రాంప్రసాద్ ఆధ్వర్యంలో సత్తెమ్మ తల్లి అమ్మవారికి శాఖంబరి అవతారం ఆలయ అర్చకులు అన్ని రకాల పండ్లు పూలతో అలంకరించారు. పెద్ద ఎత్తున అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాంప్రసాద్ మాట్లాడుతూ కోరిన వారికి కోరికలు తీర్చే అమ్మ సత్తమ్మ తల్లి అని ఈ ప్రాంత భక్తులకు పెద్ద నమ్మకమని ప్రతి ఏటా ఈ ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవి అలంకరణలో విజయ కనకదుర్గమ్మ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట వీరభద్ర థియేటర్ ఎదురుగా ఉన్న బండారువారి తోటలో వేంచేసి ఉన్న విజయకనక దుర్గమ్మ భక్తులకు శుక్రవారం శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. వివిధ రకాల పండ్లు, కూర గాయలు, ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ అర్చకుడు గూడూరు వీరభద్రశర్మ ఆధ్వర్యంలో ఈ అలంకరణ జరిగింది. ఆషాడ మాసాన్ని పురస్కరి ంచుకుని అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తలు దర్శించుకొని పూజలు నిర్వహించారు.


# మహిమాన్వితులు శ్రీ సత్యాధీశ తీర్థులు

(శ్రీ సత్యాధీశ తీర్థుల 321వ ఆరాధనా సందర్భంగా ప్రత్యేక వ్యాసం)
శ్లో॥ సత్యాభినవ యోగీంద్ర కరాంబుజసముద్భవమ్ ।
సత్యాధీశగురుం వందే హరిసేవా పరాయణమ్ ॥

శ్రీ సత్యాధీశ తీర్థులు చాలా మహిమాన్వితులు. గురుభక్తికి వీరి జీవితమే నిదర్శనం. ఆశ్రమం స్వీకరించన రోజునుండి మధ్వమత ప్రచారంతో పాటు పరమతవాదనలకు ఖండించడంలోనూ వీరు చూపినశ్రద్ధ యతీస్వరులతో పాటు పండితులు ప్రసంశించిన సందర్భాలు అనేకంఉన్నాయి అనడంలో సందేహం లేదు. మన గురుదేవులైన శ్రీశ్రీశ్రీ సత్యాత్మతీర్థులు తమ ప్రసంగాలలో శ్రీ సత్యాధీశుల వారి గురుభక్తి అపారమైనదని, వారి దీక్ష మరియు వారి గురువులైన శ్రీసత్యాభినవతీర్థుల సేవలో తరించిన మహనుబావులని అనేక సార్లు కొనియాడారు.యాతగిరి వంశ మాతామహులైన శ్రీసత్యాధీశతీర్థుల వారి సేవ సుమారు రెండు శతాబ్దాలుగా పైగా చేసుకున్నారు. యాతగిరి వారి విజ్ఞప్తి మేరకు ప్రస్తుత ఉత్తరాధిమఠాధీశులు శ్రీసత్యాత్మతీర్థుల స్వీయపర్యవేక్షణలో పూజాది కార్యక్రమాలను సుధాపండితులు విజయసింహచార్ నిర్వహిస్తున్నారు.

శ్రీ సత్యాధీశతీర్థుల వారి పూర్వాశ్రమ నామధేయం రెడ్డి జనార్ధనాచార్యులు.చిత్తూరు జిల్లా భోయపల్లె గ్రామములో 1650 ప్రాంతములో జన్మించారు. శ్రీ ఉత్తరాధిమఠ పరంపర లోని శ్రీసత్యాభినవ తీర్థులు వారికి సంగాళి గ్రామమంలో ఆశ్రమము యిచ్చి సత్యాధీశులని నామకరణ చేసారు. గురువుల ఆజ్ఞానుసారం దేశసంచారము చేస్తూ పరవాదులను జయించడమే కాక అనేక రాజాస్థానాలలో ఉన్న విద్వాంసులను కూడా జయించి రాజులచే సత్కరించబడ్డారు. ఆరోజులలో సుమారు 40వేల రూపాయిలు సంపాదించి గురువర్యులైన శ్రీసత్యాభినవ తీర్థులకు గురు దక్షిణగా సమర్పించారు. శ్రీసత్యాభినవతీర్థులు కాశీయాత్రకు వెళుతూ పీఠాధిపత్యమును మరియు సంస్థానపూజను శ్రీసత్యాధీశతీర్థులకు అప్పగించారు. గయలో శ్రీసత్యాభినవతీర్థులు విష్ణు పాదములను దర్శించుకుని పూజిస్తున్న సమయంలో మనస్సులో శ్రీసత్యాధీశులను తలచుకున్న వెంటనే శ్రీ సత్యాధీశులవారికి విష్ణుపాద మరియు సమస్త పాదదర్శనములు అయినవి.యీ విషయాన్ని గురువులు కాశీ నుండి వచ్చిన తరువాత వారికి స్వయంగా చెప్పారు. యి వృత్తాంతము తెలిసిన శిష్యులు శ్రీసత్యాధీశులను అపరోక్షజ్ఞాలుగా కీర్తించారు.

గురువులు కాశీనుండి తిరిగి వచ్చిన తరువాత శ్రీసత్యాభినవతీర్థులకు పీఠాధిపత్యము మరియు సంస్థానపూజ అప్పగించి తిరిగి దేశసంచారమునకై బయలుదేరి వెళ్ళారు.గురువుల పట్ల వున్న భక్తి మరియు వేటిపైన ఆశలేదన్న విషయం మనకు తెలుస్తోంది. శ్రీసత్యాధీశుల మేనల్లుడైన శ్రీయాతగిరి వెంకటాచార్యులు మరియు పదిమంది శిష్యులతో కలసి కాశీ,గయా యాత్రకై బయలుదేరి వెళ్ళారు.



యాత్రసమయంలో పరవాదులను జయిస్తూ కలకత్తా పరిసర ప్రాంతాలందు గల గౌఢీయ మఠస్తులతో మహ పండితులను జయించి “శ్రీహరి సర్వోత్తముడను” సిద్ధాంతమును వారందరికి వివరించి వారిచే మధ్వమత ధీక్షను స్వీకరిం చేసి సంప్రదాయాలను ఆచరింపచేసారు. నేటికీ గౌఢీయ మఠస్తులు “మధ్వాచార్య శిష్యేణ” అని చెప్పుకుంటారు. శ్రీసత్యాధీశులవారే గౌఢీయమఠస్తులను మధ్వమత సాంప్రదాయము వైపు ఆకర్షింపచేసారని తెలుస్తోంది. శ్రీసత్యాధీశులు సంచారము చేస్తూ మార్గమధ్యమున అఖండ గోదావని నదితీరమునందలి రామహేంద్రవరానికి చేరువలో నున్న పెద్దాపురం గ్రామమునకు చేరుకోగానేశ్రీవారికి దేహమునందు అస్వస్థత కలిగినది. గోదావరితీరమునుండి రాజమహేంద్రికి తనను తీసుకొని వెళ్ళాలిసందిగా కోరుతూ అక్కడే బృందావనమునకు ఏర్పాట్లు చేయుల్సిందిగా ఆజ్ఞాపించారు. శ్రీసత్యాధీశుల మేనల్లుడు వెంకటాచార్యులూ తక్షణమేపెద్దాపురంలో జమ్మి వేదవ్యాసాచార్యులను మరియు పరిసర ప్రాంతములలో వున్న మధ్వగృహస్తుల సహకారముంతో శ్రీసత్యాధీశులను రాజమహేంద్రికి తీసుకోచ్చివారి బృందావనమును గోదావరి గట్టు సమీపమున నిర్మించారు. క్రీ॥శ॥ 1703వ సం॥ స్వభానునామ సం॥ ఆషాడ బ॥అమావాస్యనాడు శ్రీ సత్యాధీశులవారు బృందావన ప్రవేశం చేసారు. శ్రీవారి బృందావనానికి సేవ చేసుకుంటూ యాతగిరి వెంకటాచార్యుల కుటుంబం రాజమండ్రిలో స్ధిరపడ్డారు.శ్రీ సత్యాధీశులు మహా మహిమోపేతులయిన యతీశ్వరులు.ఉత్తరాధిమఠ పీఠాధిపతులైన శ్రీసత్యప్రియతీర్థులు కీ॥శ॥ 1740 ప్రాంతములో దేశసంచారము చేయుచూ రాజమహేంద్రికి విజయం చేసారు. ఇక్కడ ఒక గృహస్తుని ఇంట శ్రీమూలరామదేవుని పూజచేసి భిక్ష స్వీకరించారు. ఆరాత్రి నిద్రించిన శ్రీసత్యప్రియునకు ఎవరో బెత్తముతో కొట్టినట్లు స్వప్నమయ్యెను శ్రీవారు ఉతిక్కిపడి చూడగా శ్రీసత్యాధీశులుప్రత్యక్షమయి “ఇచటనేనుండగా మరెక్కడో శ్రీమూలరామదేవుని పూజ చేయుదువా”? “మూలరామదేవులను” నాకు చూపించవా అని కోపగించుకొన్నారట. శ్రీసత్యప్రియతీర్థులు మరుసటి రోజు ఈ ఊరిలో ఏమైనా స్వామిజీల మూలబృందా వనాలున్నాయా అని విచారణ చేయగా శ్రీసత్యాధీశుల వారి మూలబృందావనం ఉన్నదని తెలుసుకొని శ్రీవారి బృందావనంపై శ్రీమూలరామదేవుల వారి విగ్రాహలను ఉంచి మంగళహరతి చేసారని ఆనాటి ఉత్తరాధిమఠానికి చెందిన స్వామీజీలు రాజమహేంద్రికి విచ్చేసినచో మెదటి రోజు శ్రీసత్యాధీశతీర్ధ శ్రీపాదుల మూలబృందావనం ఎదుటనే సంస్ధానపూజచేయుటయేకాక బృందావనం పై మూలరామదేవుల విగ్రహలను ఉంచి మంగళ హరతులు చేసే సంప్రదాయం ఆనవాయితీగా వచ్చింది. శ్రీసత్యాధీశులవారు అగ్నిఅంశ అని కొందరు మరికొందరు శేషాంశ సంభూతులని పెద్దలు చెప్పుచుండెడివారు. శ్రీసత్యాధీశులు వారి గురువులుండగానే బృందావనస్థులగుటవలన ఉత్తరాది మఠగురు పరంపరలోకి రాలేదు. కాని శ్రీసత్యప్రమోద తీర్థులవారిని పలుమార్లు కలిసిన సమయంలో చేసిన విజ్ఞప్తికి అనుగ్రహించారు. తోలుత ఉత్తరాది మఠ సంస్కృత పంచాంగంలో శ్రీసత్యాధీశుల వారి ఆరాదన విషయాన్ని ప్రస్తావించి ఆ మరుసటి సంవత్సరం నుండి తెలుగుతో పాటు అన్ని పంచాంగాలలో ముద్రించారు. తక్షణం శ్రీసత్యప్రమదతీర్ధ స్వామిజీని కలిసి సాష్టాంగప్రణామాలతో ధన్యవాదాలు తెలుపుకున్నాను. శ్రీసత్యాధీశస్వామిజీ అంటే అపారమైన భక్తి మా జనకులు శ్రీయాతగిరి వెంకటకృష్ణమూర్తి ఆచార్ గారికి. 1972 ఆప్రాంతంలో తిరుపతి నుండి వచ్చిగురువుల ఆరాధన కార్యక్రమం నిర్వహించుకుని తిరిగి తిరుపతి కి వెళుతుండేవారు. అలా అయిదు సంవత్సరాలపాటు సేవ చేసారు. మాకువారి అనుగ్రహంతో పాటు మఠసేవచేసే భాగ్యం లభించిందనడంలో సందేహం లేదు.

డా.యాతగిరి వేంకట పరశురామ్,కాకినాడ

# శాకాంబరీగా దుర్గమ్మ







**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కాకినాడ నగర ప్రజల ఇలవేల్పు స్థానిక సంత చెరువు వద్దనున్న శ్రీ కనకదుర్గమ్మ వారు. కోరిన కోర్కెలు నెరవేర్చే అమ్మగా ఈ అమ్మవారిని నగర, పరిసర ప్రాంత ప్రజలు పూజిస్తారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి శాకంబరీ అలంకరణ చేయడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆషాడ త్రయోదశిని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారికి ఆలయ ఈఓ జోగా సత్యనారాయణ, అర్చకులు సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్ లు వందల కిలోల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో అలంకారం చేశారు. స్థానిక భక్తులు అలంకారంలో సహకరించారు. వచ్చిన వారందరికీ ప్రసాద వితరణ చేశారు. శుక్రవారం వేకువఝామున 3 గంటలకు అలంకారం పూర్తయింది. 4 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమ య్యాయి. దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పలువురు అధికారులు, కూటమి నాయ కులు, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# అనర్హులకు వికలాంగుల పెన్షన్

**- 5 సంవత్సరాల నుండి సాగుతున్న వైనం**

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల ఒత్తిడితో గొల్లప్రోలులో అనర్హులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వికలాంగులపెన్షన్‌పొందుతున్నారు.వైద్యాధికారులను ప్రలోభాలకుగురిచేసి వికలాంగుల నకిలీ సర్టిఫికెట్ జతపరిచి ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టించి అక్రమంగా పెన్షన్ సొమ్ము కాసేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వృద్ధాప్య పెన్షన్ 60 సంవత్సరాలు పైబడిన వారికి ప్రభుత్వం కల్పిస్తుంది అలాగే అంగవైకల్యం కలిగిన వికలాంగులకు సైతం సామాజిక పెన్షన్ ప్రభుత్వం కల్పిస్తుంది. దీనికి విరుద్ధంగా గొల్లప్రోలు పాపయ్య సావిడి వీధి కోకిలవాణి స్ట్రీట్‌లో అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందిస్తున్నామా లేక అనర్హులకు ప్రభుత్వం సొమ్మును కట్ట పెడుతున్నామా అన్నది అధికారులు విజ్ఞప్తికే వదిలేశామంటున్నారు పలువురు స్థానిక ప్రజలు. ఇకనైనా జిల్లా అధికారులు అనర్హులను గుర్తించి అక్రమంగా 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం సొమ్మును కొల్లగొడుతున్న మాయగాళ్లు పై చర్యలు అధికారులు చేపట్టాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## బాదం సుందరరావుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు బాదం సుందరరావు సిద్ధాంత వ్యాసం అయిన “ఏన్ ఇన్వెస్టిగేషన్ ఆన్ స్ట్రెంథనింగ్ స్ట్రక్చరల్ ఎలిమెంట్స్ ఆఫ్ వేరియస్ గ్రేడ్స్ ఆఫ్ కాంక్రీట్ అడాప్టింగ్ డిఫరెంట్ టెక్నిక్స్” జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి ‘డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ’ అవార్డు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. బాదం సుందరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.రవీంద్ర ఆధ్వర్య పర్యవేక్షణలోఈ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సివిల్ ఇంజనీరింగ్ రంగంలో గత మూడు దశాబ్దాలకు పైగా విశేషకృషి చేసారు. పలు ఇంజనీరింగ్ సంఘాలలో కీలక భాధ్యతలు నిర్వహిస్తూన్నారు. గతంలో భారీవర్షాల కారణంగా నీటితో వర్సిటీలోని అన్ని రహదారులు మునిగిపోవడమే కాక పాలన మొత్తం స్తంభించిన సమయంలో బాదం సుందరరావు టీమ్ ఆ సమస్యను తొలగించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. పలు సందర్బాలలో కూడా కాకినాడ నగరంలో కూడా వారి సేవలు అందించారు.

## పెన్షన్ పంపిణీ విధులలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు

- పెరవలి మండలానికి సంబంధించి పది మందికి నోటీసులు
- ఎంపీడీవో హిమ మహేశ్వరి



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని తెల్లవారుజామున గం 4.30 లు నిమిషాల నుండి సీఎం మొదలుకొని సచివాలయ ఉద్యోగి వరకు 100% పెన్షన్ పంపిణీ చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తే కొవ్వూరు డివిజన్ కు సంబంధించి పెన్షన్ పంపిణీ విధులలో అలసత్వం వహించారని కారణంగా ఆగస్టు రెండో తేదీ శుక్రవారం కొవ్వూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వి శాంతామణి కొవ్వూరు డివిజన్ కు సంబంధించిన 177 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులు వచ్చిన వారిలో పెరవలి మండలానికి సంబంధించి పదిమందికి ఈ నోటీసులు జారీ అయ్యాయని పెరవలి ఎంపీడీవో కే హిమా మహేశ్వరి మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ షోకాజ్ నోటీసులు అందుకున్న ఈ పదిమంది ఉద్యోగులు వెంటనే వ్రాతపూర్వకం గా సమాధానం అందించాలని ఎంపీడీవో కోరారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** విద్యను అభ్యసించే ప్రతీ ఒక్కరికీ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 15 వేల రూపాయలు అందచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ పేర్కొన్నారు. సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగనాగ్ హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు,షూస్. వంటి వాటిని అందచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెరవలి ఐసిడిఎస్ ఆఫీసులో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించిన సిడిపిఓ శ్రీలక్ష్మి



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆగస్టు 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పెరవలి సిడిపిఓ శ్రీలక్ష్మి మేజర్ న్యూస్ కి తెలియజేశారు. ఆగస్టు 2వ తేదీ శుక్రవారం పెరవలి ఐసిడిఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో అంగన్వాడీ వర్కర్స్ పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తో కలిసి తల్లిపాల వారోత్సవాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి అంగన్వాడీలకు వివరించి చెబుతూ వారు వారి కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు తల్లిపాలు విశిష్టత గురించి అంగన్వాడీ కేంద్రాలలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలక్ష్మి, పెరవలి సిహెచ్ఓ రమణమూర్తి, సూపర్వైజర్లు సిహెచ్ లక్ష్మి, పీ నలిని, ఎం భాగ్యలక్ష్మి, వి సరోజినీ, బాల సరస్వతి,కార్యాలయ సిబ్బంది ఆనంద్, వరలక్ష్మి, షకీనా, పెరవలి మండల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## నివాసాలపై విద్యుత్ తీగెలు తొలగించాలని ధర్నా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఇళ్లపై నుంచి అతి ప్రమాధాకరంగా ఉన్న 11కెవి విద్యుత్ తీగెలు తొలగించి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ సామర్లకోట పట్టణం గణేష్ కాలనీ ప్రాంత వాసులు సామర్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు కచ్చా కృష్ణ, కచ్చా రాజు, పోలీమాటి ప్రసాద్, గొల్లపల్లి సత్యనారాయణ లు మాట్లాడుతూ గణేష్ కాలనీలో ఇంటి పైనుండి 11 కెవి వంటి అత్యంత ప్రమాధకరమైన విద్యుత్ వైర్లు ఉన్నందున తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కాలనీ ఏర్పడి ముప్పై ఏళ్ళు దాటినా పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లపై విద్యుత్ వైర్లను తొలగించక పోవడంతో ప్రజలకు, పెంపుడు జంతువులకు ప్రాణాపాయ పరిస్థితులు కలుగుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా రెండు రోజుల క్రితమే ఒకమహిళ విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందితున్నట్టు వారు చెప్పారు. ఆమెకు వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం అందజేయాలని, దళితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ నిన్నాదాలిచ్చారు. దానితో ట్రాన్స్ కో ఇఇ ప్రభాకర్ విచ్చేసి ప్రజలతో చర్చలు జరిపారు. అనంతరం ఆయన సిబ్బందితో కలసి గణేష్ కాలనీ లోకి వెళ్లి ప్రమాధ కారంగా ఉన్న విద్యుత్ తీగేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఇ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీగేల వద్ద గృహ నిర్మాణ పనులు జరుగుతున్నందున వాటికి విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు చెప్పారు. అలాగే ప్రమాధానికి గురైన మంగ వైద్య ఖర్చులకు పై అధికారులకు లెటర్ పెట్టేందుకు ఆసుపత్రి బిల్లులు అందించాలని కోరారు. అలాగే ఇళ్లపై ఉన్న 11కెవి తీగెలు తొలగింపునకు అయ్యే ఖర్చు అంచనాలు తయారుచేసి ఆ పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి సహకారం కోరెందుకు కాలనీ ప్రజలతో కలసి ఎమ్మెల్యే ను కలిసేందుకు త్వరలో చర్యలు చేపట్టనున్నట్టు ఆయన హామీ ఇచ్చారు. దానితో ప్రజలు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు ఎండి జాఫర్, నులక జాన్, కే తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఘనంగా AVINYA వేడుకలు






కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌చే డిజిటల్ మార్కెటింగ్ వారు నిర్వహించిన ∼ూ∘×చీూ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విభాగంలోని డిజిటల్ మార్కెటింగ్ విద్యార్థులు నిర్వహించిన AVINYA కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.రేవంత్, CEO బ్రాండ్‌బజ్ విచ్చేసారని పేర్కొన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు చాలానే ఉన్నప్పటికీ వాటిలో దీటూ డిజిటల్ మార్కెటింగ్ కీలకమని చెప్పాలి. తమ కళాశాలలో బిబిఏ ఫైనాన్స్, మార్కెటింగ్ ఇలాంటి వివిధ రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, చదువు పూర్తాకాకముందే విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. ఇందుకు కారణం విద్యార్థులు అకడమిక్ నాలెడ్జ్‌తోపాటు ప్రాక్టికల్‌నాలెడ్జ్‌అలవరుచుకోవడానికి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ మీదఅవగాహనకలిగి వుండటం అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.రేవంత్ మాట్లాడుతూ తాజాగా గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ చేసిన సర్వేలో డిజిటల్ మార్కెటింగ్ నిపుణుల కోసం ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నట్లు తేలింది. అంతేకాకుండా క్యూఎస్ గ్లోబల్ 200 బిజినెస్ స్కూల్స్ విడుదల చేసిన మునుపటి నివేదిక ప్రకారం, బహుళజాతి కంపెనీలలో భారతీయ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లను ఎంచుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుంచే మేధోపరిజ్ఞానం, సాంకేతికమరియునిర్వాహక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని విజయం దిశగా అడుగుల వేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ తమ కళాశాల ప్రాంగణంలో AVINYA వేడుకలు చాలా ఘనంగా జరిగాయని, ముఖ్య అతిథులుగా డా॥ బి.యి.వి.యల్ నాయుడు మరియు కె.రేవంత్, హాజరు అయ్యారని తెలిపారు. కార్పొరేట్ ప్రపంచంలో తమ పూర్వ విద్యార్థులు మార్కెటింగ్,అడ్వర్టైజింగ్, బ్యాంకింగ్ కన్సల్టెన్సీ, డిజిటల్ మార్కెటింగ్, తదితర రంగాలలో ప్లేస్‌మెంట్స్ సాధించారనిఅన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులకు కార్యనిర్వాహక నైపుణ్యాలు, మేధొపరిజ్ఞానం అలవరుతుందని తెలిపారు.ఆకార్యక్రమాన్ని నిర్వహించిన మేనేజ్‌మెంట్ విభాగాధిపతి జి.అబ్రహం మరియు అధ్యాపకులును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలోకళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి జి.అబ్రహం,తదితర మేనేజ్‌మెంట్ అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అలుపెరగని ప్రజా నాయకుడు నాయకుడు సున్నం రాజయ్య నాలుగవ వర్ధంతి నేడే



**కూనవరం,మేజర్ న్యూస్ :** నీతికి నిజాయితీకి నిలువెత్తు అద్దం సున్నం రాజయ్య తన 30 సంవత్సరాల ప్రజా జీవితంలో 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలు ప్రజా నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందిన నిస్వార్థ జీవి సున్నం రాజయ్య, శాసనసభ సభ్యుడిగా మూడుసార్లు గెలుపొందినప్పటికీ బస్సులలో ప్రయాణం ఆటోలో ప్రయాణం చేసి ఆయన నిజాయితీ నిబద్ధతను ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యాన్ని కలిగించేది ఒకసారి శాసనసభకు ఆటోపై ఎమ్మెల్యే రాజయ్య అసెంబ్లీకి వస్తుండగా గేటు వద్ద పోలీసులు నిలుపుదల చేయటం జరిగింది. అయ్యా నేను ఎమ్మెల్యే అని ఇదిగో నా గుర్తింపు కార్డు అని కార్డు చూపితే పోలీసులు నివ్వరు పోయారు ఈ సంఘటన ఆ రోజులు జాతీయ మీడియాని కూడా కదిలించింది రాజయ్య రాజకీయ ప్రవేశం చేసే నాటికి భద్రాచలం డివిజన్ తీవ్ర నిర్బంధాలు ఎదుర్కొంటుంది నక్సలైట్ పార్టీతో సిపిఎం పార్టీ తీవ్ర విభయదాలు ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులు ఏర్పరచుకొని ఐదుగురు నాయకులను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో పార్టీ బాధ్యతలు పూర్తిగా రాజయ్య భుజస్కంధాల మీద పడినప్పటికీ పార్టీని ముందుకు తీసుకుపోవటం రాజయ్య సఫలీకృతుడయ్యారు రాజయ్య తన జీవితకాలం పార్టీకి అంకితం చేస్తూ చనిపోయే వరకు ఎర్రజెండా పార్టీని ముందుకు తీసుకు వెళ్లిన ఆదర్శమూర్తి. తన పిల్లలకు సైతం విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు చంద్రావు కెప్టెన్ లక్ష్మి మల్లు స్వరాజ్యం పేర్లు పెట్టుకోవడం విశేషం ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే ఎమ్మెల్యే ని దరిచేరలేని పరిస్థితి ఉంటే మూడుసార్లు గెలిచిన నిత్యం ప్రజల మధ్యలో మమేకమై తిరిగిన వ్యక్తి సున్నం రాజయ్య నాలుగు సంవత్సరాలు అయినా ఇంకా ఈ ప్రాంతంలో ప్రజలు నిత్యం స్మరించుకోవడం విశేషం..

## ప్రయాణికులకు వాహనాలు నడిపటప్పుడు వారికి భద్రతపై అవగాహన



–“డిఎల్ఎస్ఏ” ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్‌లో అవగాహన కార్యక్రమం
–డిఎల్ఎస్ఎ కార్యదర్శి ప్రకాష్ బాబు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ వాడడం వారి సామాజిక బాధ్యతే కాకుండా , విలువైన ప్రాణాలను సైతం కాపాడు కోవడం సాధ్యం అవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రకాష్ బాబు తెలిపారు. వారు శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులతో వాహన నడిపే సమయం హెల్మెట్, సీటు బెల్టు ధారణ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎల్ఎస్సి కార్యదర్శి కె.ప్రకాశ్ బాబు మాట్లాడుతూ, వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిపై ఒక కుటుంబం ఆధారపడింది అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇచ్చే సందర్భంలో తగిన జాగ్రత్తలు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యం ఆ కుటుంబాలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా , ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల గురి అయ్యే అవకాశం ఉందన్నారు. లైసెన్స్ లేకుండా పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా అటువంటి వాహనాలను సీజ్ చేసి యజమానులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కూటర్లు మోటార్ సైకిల్ నడిపే సమయం లో హెల్మెట్ ధారణ, కార్లు నడిపి సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మీ ఇంటి వద్ద మీకోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారన్న స్పృహ ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. రోడ్డు మీదికి వచ్చే వాహనదారులు తగిన నియమ నిబంధనలు పాటించకపోవడం చాలా బాధాకరం అన్నారు. మన భద్రత మన చేతుల్లోనే ఉంది అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి కె. షర్మిల అశోక్, డిపో మేనేజర్ షేక్ సబ్నం, ఆర్టీసీ అధికారులు జి. రామకృష్ణ, పి హరినాద్ రావు , సోమశేఖర్, ఎస్ బి ఎల్ రావు, ఏ పద్మజారాణి, , సిబ్బంది , ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్ పనులు పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎదురుగా ఉన్న అన్నా క్యాంటిన్ పనులను గురువారం పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పరిశీలిం చారు. ఈ సందర్భంగా డిఇ ఆదినారాయణ పనుల ప్రగతిని కమీషనర్‌కు వివరించారు. ఈ నెల 15వ తేది నుంచి అన్నా క్యాంటిన్లు ప్రారంభించాలన్న ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల ఆదేశాల నేపథ్యంలో పనులన్ని త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ పద్మావతి అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా అన్నా క్యాంటిన్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ కోటయ్యరెడ్డి వీధిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి శుక్రవారం శాకాంబరిగా భక్తులకు దర్శమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా అంగర సత్తిబాబు ఆధ్వర్యంలో సత్తెమ్మ తల్లి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. అన్ని రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్ధించారు. కోరిన వారికి కోరికలు తీర్చే అమ్మ సత్తెమ్మ తల్లి అని ఈ ప్రాంత భక్తులకు పెద్ద నమ్మకమని ప్రతి ఏటా ఈ ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. అమ్మవారి అలంకరణలో అంగర సత్తిబాబు, శిరీష దంపతులు, మేరేటి శ్రీనివాసరావు, సుధారాణి దంపతులు, బాకి వెంకటరమణ, రమ దంపతులు, బాకి వీరబాబు, బచ్చు కృష్ణ, శారద దంపతులు, రాంబుడ్డి పాపారావు, దుర్గ దంపతులు, సాధనాల కృష్ణ, రత్నమాల దంపతులు, ఉప్పాడ గాంధీ, వర దంపతులు, మద్ది కోటి, సీత దంపతులు తదితరులు పాల్గొని తరించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**– వేడుకల నిర్వహణకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**– జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్షించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 15వ తేదీన కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించతలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 10వ తేదీలోగా పంపించాలని సూచించారు. చిన్నారులు, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏటా



జరుపుకునే తరహాలోనే పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.కాకినాడ నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా సరిచూసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్‌నెస్ చెక్ చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సక్రమంగా ఉండేలా సంబంధిత అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని, ఇందుకు తగిన సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎఫ్ఓ ఎస్.భరణి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల వసూళ్ళపై యానిమేటర్లు దృష్టి పెట్టాలి

**– ఎపిఎం సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఎపిఎం పుప్పాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన యాని మేటర్లతో బ్యాంక్ రుణాల వసూళ్ళపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంక్ రుణాల వసూళ్ళను ఎప్పటికప్పుడు త్వరితగతిన వసూలు చేసి బ్యాంక్‌కు కట్టే విధంగా గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించాలని యానిమేటర్లకు సూచించారు. స్టేట్‌బ్యాంక్ మేనేజర్ సిహెచ్.లోవశాస్త్రి ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ ఆర్ధిక సంవత్సరం స్టేట్ బ్యాంక్ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు సుమారు రూ.5 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర స్వయం నారీశక్తి, పిఎం ఇజిపి, పిఎం ఎఫ్ఎంఇవై, ముద్రా లోన్ వంటి వాటిపై యానిమేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిసిలు కె.తవుడు, ఎస్.శ్రీనివాస్, బి.దుర్గ, యానిమేటర్లు సుజాత, వరలక్ష్మీ, మహాలక్ష్మీ, అకౌంటెంట్ కుమారి, పలువురు యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ సిఐగా చైతన్య కృష్ణ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ సిఐగా చైతన్య కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న చైత్యన్య కృష్ణకు రూరల్ స్టేషన్ సిబ్బంది, కూటమి నేతలు అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు సిఐ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏలూరు రేంజ్ పరిధిలో పలువురు సిఐ లకు బదిలీలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐ చైత్యన్య కృష్ణ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ పరిధిలోని శాంతి భద్రతలకు కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లాలో 104 ప్రత్యేక కౌంటర్ల ద్వారా తగ్గింపు ధరకు బియ్యం, కందిపప్పు




**– ఇంఛార్జి జెసి నరసింహులు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వారు వినియోగదారులకు తక్కువ ధరకు బియ్యం మరియు కందిపప్పు అందించాలనే ఉద్దేశ్యంతో రైతు బజార్లు, స్పెషల్ కౌంటర్లు యందు మరోసారి కందిపప్పు మరియు బియ్యం ధరలు తగ్గించి యున్నారు. "సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల అమ్మకం" అను బ్యానర్ అన్ని రైతుబజార్లు మరియు స్పెషల్ కౌంటర్లు యందు ప్రదర్శించవలసిందిగా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో మిల్లర్లతో ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో 104 ప్రత్యేక కౌంటర్లు ప్రారంభించి, సదరు కౌంటర్లు ద్వారా అమ్మకములు జరుగుచున్నవి. ఆ మేరకు తగ్గించున్న ధరల వివరాలు తెలియ చేస్తూ కిలో ధర కందిపప్పు (దేశవాళి).బహిరంగ మార్కెట్ రూ.165/– తగ్గించిన ధర రూ.150/– , బియ్యం (స్టీమ్) బహిరంగ మార్కెట్ లో రూ.55/–, తగ్గించిన ధర రూ.47/– లకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మండలముల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వివరాలు రాజమహేంద్రవరం అర్బన్ – 47 , రాజమహేంద్రవరం రూరల్ – 21 , గోకవరం – 3 ,కోరుకొండ – 4 , సీతానగరం –1 , రాజానగరం – 1 , రంగంపేట – 1,అనపర్తి– 5,కొవ్వూరు–2,చాగల్లు – 1,నిడదవోలు – 12 , తాళ్ళపూడి – 2 , దేవరపల్లి – 1 , నల్లజర్ల – 2 , ఉండ్రాజవరం–3, పెరవలి – 1 పైన తెలిపిన మండలములలో రైతుబజార్లు మరియు షాపుల యందు కందిపప్పు మరియు బియ్యం తగ్గించినధరలకు అమ్మకమునకు అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. కావున వినియోగ దారులకు ప్రచారం మరియు అవగాహన కల్పించవలసిందిగా తెలియచేయడమైనది. జిల్లాలో పౌర సరఫరాల శాఖ మరియు లీగల్ మెట్రాలాజి వారు సంయుక్తంగా రైస్ షాపుల పై దాడులు నిర్వహించి, బ్రాండ్ వారీగా ధరల పట్టిక లేనందున, ముద్రించనందున మరియు బియ్యం బస్తాలలో తూకం తక్కువగా ఉండడం వలన రాజమహేంద్రవరం అర్బన్ మండలం నందు 5 రైస్ షాపులపై కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు ..కావున జిల్లాలోని రైస్ మిల్లులు రైస్ షాపులు, ఆయిల్ షాపులు, రైతుబజార్లు, బిగ్ చైన్ రిటైలర్స్ మరియు కిరాణా వర్తకులందరూ బ్రాండ్ వారీగా ధరల పట్టిక ప్రదర్శించవలెనని, బస్తాలపై %వీ్రా% రేటు ఉండే విధంగా సరి చుసుకొనవలేనని, కొనుగోలు చేసుకున్న సరుకుకు బిల్లు తీసుకొన వలెనని, వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు లు జారీ చేయవలసిందిగా కోరి యున్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాధికారి పి విజయ భాస్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిఆషాఢమాసజాతర మహెూత్స వాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మఅమ్మవారి జాతర మహెూత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబ డుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారంభక్తులుఅమ్మవారిని దర్శించుకుని మొక్కుబ డులు సమర్పించుకోవడం జరిగింది. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్ల ఏర్పాటు, క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేయడం జరిగింది.

అలాగే శానిటేషన్ సిబ్బందితో దేవస్థానం ఆవరణలో మరియు పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి, ఆసా దులు రాయ రామచం ద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ,శివ ఉన్నారు.

## ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం,తాడేపల్లి వద్ద రాష్ట్రవ్యాప్తంగాఉన్న ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలనీ,ఉద్యోగ భద్రత కల్పించి పనిదినాల టార్గెట్లను రద్దుచేసి కనీస వేతనం 20,000/? అమలుచేసి మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలనీ కోరుతూ నిరసన తెలియజేసి గ్రామీణాభివృద్ధిశాఖకమీషనర్ గౌరవ శ్రీ మైలవరపు కృష్ణతేజ గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కె.ఉమా మహేశ్వరావు, యం.పరంధామయ్య, బి.నరసింహులు, వీరేష్, మహేష్,భాషా,రవి,హరి,వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చరల్ స్టాటిస్టికల్ సర్వేపై అర్హత పరీక్ష కోసం శిక్షణ

**– ఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు శిక్షణ తరగతులు**

**– హాజరైన రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్స్, గ్రేడ్–1 గ్రామ రెవిన్యూ అధికారులు**

**– సిపివో ఎల్. అప్పలకొండ**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రెవిన్యూ శాఖలో గల జూనియర్ అసిస్టెంట్స్, గ్రేడ్–1 గ్రామ రెవిన్యూ అధికారులకు పంట కోత అంచనా సర్వే మరియు వ్యవసాయ గణన అతయ పరీక్షలకోసం ముందస్తు అవగాహన అంశములపై ఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు శిక్షణ నిర్వహిస్తున్నామని జిల్లా అర్థ గణాంక అధికారి (సి.పి.ఓ) ఎల్.అప్పలకొండ తెలిపారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రెవిన్యూ శాఖలోని జూనియర్ అసిస్టెంట్స్, గ్రేడ్–1 గ్రామ రెవిన్యూ అధికారుల శిక్షణ కార్యక్రమం కు తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఎల్.అప్పలకొండ మాట్లాడుతూఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని,ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వేవిషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.శిక్షణాకార్యక్రమాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని తెలియ చేశారు. అదే విధంగా సర్వే విషయాలపై అవగాహన కల్పించడం, భవిష్యత్తులో పదోన్నతుల్లో భాగంగా సర్వే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తొలి రోజు శిక్ష5 కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి స్టాటిస్టికల్ అధికారులు, గ్రేడ్–1 గ్రామ రెవిన్యూ అధికారులు, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌లు, పాల్గొనడం జరిగిందన్నారు.


## ట్రస్ట్ హాస్పటల్‌కు వెళ్ళి ఫించను అందజేసిన సిబ్బంది



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.ఉషారాణి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలలో కొంతమంది ఫించనుదారులు ఆసుపత్రిలో వివిధ కారణాలతో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న నేపధ్యంలో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో ఫించన్ల పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని గోరింట గ్రామానికి చెందిన అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.సాహితి కాకినాడలోని ట్రస్ట్ హాస్పటల్‌కు వెళ్ళి ఫించను అందజేశారు.

## శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన ముంగండ ముత్యాలమ్మ తల్లి

**– 31 రకాల కూరగాయలతో అమ్మవారికి అలంకరణ**



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని ముంగండ గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారు శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు 31 రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. ముంగండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అమ్మవారికి పసుపు కుంకుమ చీర సమర్పించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించుకున్న బళ్ళారి రాఘవ 144వ జయంతి ఉత్సవాలు



**– వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.డి.శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** న్యాయవాది వృత్తిలో ప్రసిద్ది చెందిన బళ్లారి రాఘవ ప్రతిభను గుర్తించి అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఆయనను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించి రావ్ బహదూర్ బిరుదును ఇచ్చి సత్కరించారని, ప్రతి విద్యార్థి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో శ్రీ బళ్ళారి రాఘవ ( తాడిపత్రి రాఘవా చార్యులు)144 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ బాల్యం నుంచే నటనలో, నాటకాల్లో ఆశక్తి చూపేవారని, నాటకంతో పాటు చదువులోనూ ఎంతో ప్రతిభను చూపేవారన్నారు. న్యాయశాస్త్రం లో ఉత్తీర్ణత సాధించి మద్రాస్ లో న్యాయశాస్త్రాన్ని సాధన చేయటం ప్రారంభించారన్నారు.

కొద్ది కాలంలోనే ఆయనకు న్యాయవాదిగా ముఖ్యంగా క్రిమినల్ కేసులు వాదించటంలో ప్రసిద్ది చెందటంతో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఆయన ప్రతిభను గుర్తించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించి రావ్ బహదూర్ బిరుదును ఇచ్చి సత్కరించారని తెలిపారు. నేటి తరం విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశఅభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డా. హెచ్.సునీత నిర్వహించగా, కళాశాలలో ఎన్ఎస్.ఎస్.ఆధ్వర్యలో హెల్త్ క్యాంప్ నిర్వహించగా విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి అమ్మవారికి చీర, సారే అందుచేత



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఆషాఢమాసం పురస్కరించుకుని పంచారామ క్షేత్రం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో గల బాలా త్రిపుర సుందరి అమ్మ వారికి సారె,చీర అందించే కార్యక్రమం శుక్రవారంకన్నులవైభవంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ముందుగా మాండవ్య నారాయణ స్వామి ఆలయం వద్ద అమ్మవారికి అందించే సారె..చీరను ఉంచి.ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాండవ్య నారాయణ స్వామి ఆలయానికి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్ చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొవ్వూరు పట్టణ, రూరల్ సీఐలు బదిలీ



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు పట్టణ, రూరల్ సీఐలు బదిలీ అయ్యారు. పట్టణ సిఐగాపి.విశ్వంబదిలీపై వస్తున్నట్లు ఉత్తర్వులు అందాయి.


ఈయన ఇప్పటివరకూ ఏలూరు సిసిఎస్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. కొవ్వూరు రూరల్ సిఐగా బి.విజయ్ బాబు బదిలీపై వస్తున్నట్లు ఉత్తర్వులు అందాయి. ఈయన ఇప్పటివరకు రాజమండ్రి సిసిఎస్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు.

# చెల్లుబోయిన ఇంట జమాల్ ఖాన్ సందడి..



**రాజమహేంద్రవరంరూరల్,మేజర్‌న్యూస్:**వేమగిరిలోప్రముఖ ఆయుర్వేద వైద్యులు,టిడిపి నేత మహమ్మద్ జమాల్‌ఖాన్ సందడిచేశారు. రంప చోడవరం నియోజవర్గ లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషిచేసిన రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా ఉన్న కడియం మండలం వేమగిరి కి చెందిన రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి, జోన్2 కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలవడానికి శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, టిడిపి నాయకులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఆయన స్వగృహానికి వేమగిరి విచ్చేశారు. స్థానిక టిడిపి నేతలతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిహేను సంవత్సరాలుగా గెలుపు ఎరగని రంపచోడవరం నియోజవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు శ్రీనివాస్ ఎంతో పాటు పడ్డారని జమాల్ ఖాన్ కొనియాడారు. అలానే పార్టీ పట్ల నిబద్ధత,అంకితభావంతో పనిచేసే శ్రీనివాస్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అంతకు ముందుగా జమాల్ ఖాన్ ను శ్రీనివాస్ స్థానిక నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు జోగి చక్రవర్తి, గుత్తుల శేషగిరి, జోగి గోవిందు, జోగి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి సారె సమర్పణ



**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** అల్లూరి సీతా రామరాజు జిల్లా రంప చోడవరం సంత మార్కెట్ లో కొలువైన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి విశ్వహిందూ పరిషత్ కేంద్ర కమిటి ఆదేశాల మేరకు ఆషాఢ మాసం చివరి శుక్రవారం అమ్మవారికి ఆలయ పూజారి లింగాల సీతారామాంజనేయ ప్రసన్న కుమార్ శర్మ ఆర్చకత్వంలో భక్తులు సారె సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, విశ్వహిందూ పరిషత్ మండల ప్రముఖ్(ప్రాభారి) నల్లమిల్లి వేంకట రామారెడ్డి, అధ్యక్షులు పింజర్ల నాగవీరభద్రరావు, జిల్లా సహకార్యదర్శి అన్నవరెడ్డి కృష్ణకిషోర్, మండల కార్యదర్శి వెలిశెట్టివీరభద్రరావు, కార్యవర్గ సభ్యులు, సమరత సేవా ఫౌండేషన్ జిల్లా సంయోజిక్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పవరం ఎస్‌హెచ్‌ఓగా పెద్దిరాజు



కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ : సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బొక్క పెద్దిరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన వై.ఆర్.కె.శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దిరాజుకు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.